

# మనం

## మెదక్ సంగారెడ్డి సిద్ధిపేట

ఆదివారం । 4 । మే । 2025 పేజీలు: 6




# శనిగరంలో ఫిష్ మార్కెట్

- ధాన్యం తరలింపులో వాహనాల ఇబ్బంది ఉండొద్దు
- ఇంటిగ్రేటెడ్ స్కూల్ టెండర్ పూర్తి..పనులు షురూ
- గ్రామాల్లో మంచి నీటి సమస్య లేకుండా చర్యలు
- మహిళలకు రైస్ మిల్
- రాష్ట్ర రవాణా, బీ.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కోహెడ,మే 3,(మనం న్యూస్): వంటి మామిడి దగ్గర వెజిటబుల్ మార్కెట్ మాదిరి శనిగరం వద్ద చేపల మార్కెట్ ఏర్పాటు చేస్తాం అని రాష్ట్ర రవాణా, బీ.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని శనిగరం గ్రామంలో అధునాతన పాడి క్లీనర్ అండ్ డ్రయ్యర్ యంత్రాన్ని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరితో కలసి శనివారం మంత్రి పొన్నం ప్రారంభించారు. ఈ సందర్బంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ శనిగరంలో ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఫిష్ మార్కెట్ వచ్చి పోయే వారు కొనుక్కునేలా ఏర్పాటు చేస్తామన్నారు. ఫిషరీస్ సంఘాలు అక్కడే చేపలు అమ్ముకోవాలని సూచించారు. ధాన్యం తరలింపులో వాహనాల ఇబ్బంది లేకుండా చూసుకోవాలని , రైతులకు ధాన్యం పేమెంట్ వెంట వెంటనే పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కువ వరి ధాన్యం కొనుగోలు ఉన్న ప్రాంతంలో పాడి క్లీనర్ అండ్ డ్రయ్యర్ యంత్రాలు అందిస్తున్నాం అన్నారు. శనిగరం ప్రాజెక్ట్ దగ్గర ఉండడంతో ఇక్కడ వరి ధాన్యం ఉత్పత్తి అధికంగా ఉంటుంది అన్నారు. శనిగరం ప్రాజెక్ట్ కాలువలు పూడిక తీస్తే వరి అధికంగా ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. దానికి అనుగుణంగా ఇరిగేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని తంగళ్లపల్లి గ్రామంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులకు టెండర్ పూర్తి అయ్యింది అన్నారు. రూ.180 కోట్లతో పనులు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. శనిగరం కి బస్సు కావాలని అడిగారు త్వరలోనే బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. మీకు ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని కోరారు.
గ్రామాల్లో మంచి నీటి సమస్య లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కొత్త యంత్రాలు కాపాడుకోవడానికి రూ. 5 లక్షలతో షెడ్డు ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. అకాల వర్షాలు వల్ల రైతులకు ఇబ్బంది కలగకుండా తాటిపత్రులు

-మిగతా 2లో

# అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

**నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం**

**కలెక్టర్ క్రాంతి వల్లూరు వెల్లడి**



సంగారెడ్డి మే 3 మనం న్యూస్ ప్రతినిధి...ఈ నెల 4వ తేదీన(ఆదివారం) జరగనున్న నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరగనున్ననీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో 3,320మంది పరీక్షకు హాజరు కానున్నారు.సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మొత్తం 7 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు . అందులో ఐ ఐ టి కంది లో 1,2 పరీక్షా కేంద్రాలు , తార ప్రభుత్వ కళాశాల సంగారెడ్డి 1 పరీక్ష కేంద్రాన్ని,జేఎన్టీయూ సుల్తాన్పూర్ లో 1,2 పరీక్షా కేంద్రాలు, కేంద్రీయ విద్యాలయం ఎద్దు మైలారంలో -మిగతా 2లో

# ఆరోగ్యాన్ని పాడు చేసే పరిశ్రమలు మాకొద్దు

- పసిపిల్లల జీవితంతో చెలగాటం ఆడుతున్న బొంతపల్లి పరిశ్రమలు
- ఈ ప్రాంతంలోని పిల్లల శరీరం నలుపు రంగులోకి మారుతుంది
- ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోని పీసీబీ అధికారులు
- వందలో ఒకరు మానసిక ఇబ్బందులు,బుద్ధిమాంద్యం
- ముఖ్యంగా ధనలక్ష్మి పరిశ్రమ నుండి వచ్చే ఐరన్ దుమ్ము



గుమ్మడిదల మే 03 (మనం న్యూస్ ప్రతినిధి): గుమ్మడిదల మండల మున్సిపాలిటీ పరిధిలో బొంతపల్లి ప్రాంతంలో పరిశ్రమల నుండి గత కొంత కాలంగ ఫర్నస్ బూడిద గాలిలో కలిసి ఇళ్లల్లో పడుతుందని స్థానిక ప్రజలు తెలిపారు.ఈ విషయంపై పీసీబీ అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన కూడా ఫలితం లేకుండా పోయిందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తు మా ఆరోగ్యానికి పాడు చేస్తున్నటువంటి అలాంటి పరిశ్రమలు మాకొద్దు అంటూ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలలో బొగ్గును మండిస్తే అది బూడిదగా ఏర్పడి గాలిలో కలిసి ఇంటి చుట్టు ప్రక్కల ప్రాంతల పైన పడి అనేక ఇబ్బందులు కలిగిస్తుందని, పసిపిల్లలు ఆరుబయట మరియు డాబ పైనకు వెళ్లి ఆడుకోవడంతో వారి పాదాలు మరియు శరీరం నలుపు రంగులోకి మారుతుందని అన్నారు.ఎగిరేబూడిద వలన మోటారు వాహనాలు, విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. అలాగే రసాయన పరిశ్రమలు భూమిలో వ్యర్థ రసాయనాలు వదలడం వల్ల సారవంతమైన భూములు బీడు భూములుగా మారుతున్నాయి.నిత్యం ధనలక్ష్మి పరిశ్రమ నుండి వచ్చే ఐరన్ దుమ్మును పీల్చుకోవడం ద్వారా శ్వాస సమస్యలు,దృష్టి దోషాలు వంటివి ఏర్పడతాయి. పిల్లల్లో బుద్ది మాంద్యం ఏర్పడి అనేక రోగాలకు

-మిగతా 2లో



# శనిగరంలో ఫిష్ మార్కెట్

మొదటి పేజీ తరువాయి

ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. తేమ శాతం మంచిగా ఉంటే త్వరగా ధాన్యం కొనుగోలు జరుగుతుంది అన్నారు. కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న మహిళా సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు. మహిళా సంఘాల తరుపున రైస్ మిల్ ఇవ్వాలని కోరుతున్నారని రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు రైస్ మిల్ ఇవ్వాలని పరిశీలన ఉంది.. అలాంటిది ప్రారంభమైతే మొదట ఇక్కడే రైస్ మిల్ ప్రారంభిస్తాం అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జిల్లా కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీవో రామ్మూర్తి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బోయిని నిర్మల, మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, శెట్టి సుధాకర్, కర్ర రవీందర్, గాజె శ్రీధర్, చింతకింది శంకర్, నారాయణ, తాళ్లపల్లి శ్రీనివాస్, అజ్జు యాదవ్, వేల్పుల వెంకటస్వామి, తదితరులున్నారు

# అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

మొదటి పేజీ తరువాయి

పరీక్ష కేంద్రాన్ని, గవర్నమెంట్ హై స్కూల్ శివాజీ నగర్ లో 1 పరీక్ష కేంద్రం, మొత్తం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక నోడల్ అధికారిని నియమించామని అన్నారు.

అభ్యర్థులు పరీక్ష ప్రారంభం అయ్యే సమయానికి కనీసం అరగంట ముందే లోనికి చేరుకోవాల్సి ఉన్నందున, నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని అన్నారు. నిర్ణీత సమయం దాటిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు.

పరీక్ష హాల్ లోనికి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ వంటి ప్రక్రియలు చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు ముందస్తుగానే చేరుకోవాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డు పైన ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, మరొక పోస్ట్ కార్డు సైజు ఫోటోను అతికించాలని అన్నారు.

దనంగా మరొక పాస్పోర్ట్ సైజ్ ఫోటోను, అప్డేటెడ్ ఆధార్ కార్డును, లేటెస్ట్ ఫోటోతో కూడిన ఐ.డి ప్రూఫ్ ను అభ్యర్థులు తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు.దివ్యాంగ అభ్యర్థులు వైకల్యాన్ని ధ్రువీకరించే సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు.

పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు పెన్నులు, పెన్సిళ్లను, ఇతర ఎలాంటి వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకురావద్దని సూచించారు. పరీక్షా కేంద్రంలోని అభ్యర్థులకు అక్కడే పెన్నులను సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ ఉపకారణాలైన మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు, బ్లూటూత్ వంటివి అనుమతించబడవని అన్నారు.



ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని, పకడ్బందీ నిఘా నడుమ సజావుగా పరీక్ష జరిగేలా చర్యలు తీసుకున్నామని, పోలీసు బందోబస్తు ఉంటుందని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు.

# ఆరోగ్యాన్ని పాడు చేసే పరిశ్రమలు మాకొద్దు

మొదటి పేజీ తరువాయి

గురవుతున్నారు మొక్కల్లో కూడా ఎదుగుదల క్షీణిస్తుంది. వీటి వలన ఉపిరితిత్తుల క్యాన్సర్లు వచ్చే అవకాశాలు ఈ ప్రాంతాల వారికి ఎక్కువగా ఉన్నాయి. ఇది పొగ మంచుతో కలవడం వలన మానవుల్లో శ్వాసకోశ సంబంధ వ్యాధులు,అలర్జీ,ఆస్తమా వస్తాయి.

ముఖ్యంగా హైదరాబాద్ నుండి మెదక్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన,ఇళ్ల మధ్యలో ధనలక్ష్మి ఐరన్ కంపెనీ ఉండడంతో ఐరన్ కోసం నిత్యం బొగ్గును మండించిన సమయంలో అది చిమ్మి రోడ్డు ప్రక్కన ఇళ్ళ మీద పడిపోతుంది. గ్రామ నివాసులు కనీసం ఉతికిన బట్టలను కూడ బయట వెయ్యలేదు పరిస్థితి ఉంది, ఇతర వాహనాలు రోడ్డు మీదుగా వెళ్ళినప్పుడు బూడిద గాలిలో ఎగిరి ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు.వెంటనే ఇప్పటికైనా పీసీబీ అధికారులు కానీ స్థానిక ప్రజా ప్రతినిధులు ఇళ్ల మధ్యలో ఉన్న ఐరన్ పరిశ్రమను ఎత్తివేసి కనీసం ఊరికి మూడు కిలోమీటర్ల దూరంలో పెట్టించి గ్రామ ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడాల్సిందిగా డిమాండ్ చేస్తున్నారు.


## పీల్చలేము - తాగలేము

బొంతపల్లి పారిశ్రామిక ప్రాంతంలో అనేక పరిశ్రమలు ఉండటం వల్ల వాటి నుండి వెలువడే వ్యర్థ రసాయన జలాలు,పొగ,దుమ్ము, దూలి,కార్బన్ డయాక్సైడ్ మరియు కార్బన్ మోనాక్సైడ్ వంటి విశవాయులు నీటిలో మరియు గాలిలో కలిసి స్వచ్ఛమైన గాలి పీల్చుకోవడానికి తాగడానికి నీళ్లు కూడా ఇక్కడి ప్రజలకు దొరకడం లేదు.త్రాగే నీరును,గాలిని కూడా కలుషితం చేశారు.

పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థ జలాలు ఇక్కడి చెరువులోకి వదలటంతో చెరువులోని నీరు కలుషితా అయి చేపలు,జల చర జీవులు చనిపోవడం జరుగుతుందని.ఇక్కడి భూగర్భ జలాలు కూడా పూర్తిగా కలుషితం కావడంతో తాగడానికి నీరు లభించక పోయింది.ఈ నీరు సుమారు 2500 నుండి 3000 వరకు టీడీఎస్ ఉంటుంది.ఇక్కడి ప్రజలు ఈ నీటిని కనీస అవసరాలు కూడా ఉపయోగించలేకపోతున్నారు. ఈ ప్రాంతంలో నీరు కలుషితం కావడంతో ఫిల్టర్





చేసిన నీటిని డబ్బులతో తెచ్చుకునే పరిస్థితి వీరికి ఏర్పడింది.

ఈ ప్రాంతంలో నివసించే వారికి 100 లో ఒకరు అంగవైకల్యంతో, బుద్ధి మాంద్యంతో, శ్వాసకోశ వ్యాధులతో, క్యాన్సర్లతో ఇలా అనేక రకాల వ్యాధులతో సతమతమవుతున్నారు ఏమి చేయాలో ఎవరిని అడగాలో తెలియక డబ్బులు ఉన్నవారు ఇక్కడ ఉన్న ఇళ్లను వదిలేసి కలుషితం లేని గ్రామాలలో వెళ్లి జీవనం కొనసాగిస్తున్నారు.మరి ఏమి లేని వాని పరిస్థితి ఇక్కడే 100 సంవత్సరాలు ఆయుష్ తో ఉండాల్సిన వాడు 50 సంవత్సరాలకే అనారోగ్యానికి గురవుతున్నాడు హాస్పిటల్ కి వెళితే అక్కడ డబ్బుతో కూడుకున్న వ్యవహారం కాబట్టి చేసేది ఏమీ లేక ఉన్నంతకాలం ఇలాగే ఉండాలని ప్రజా ప్రతినిధులను ఉన్నతాధికారులను ఇలాంటి పరిశ్రమలు తొలగించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## మయమాటలు చెప్పే నాయకులు, ప్రజా ప్రతినిధులు,

నాయకులు పరిశ్రమలతో కలిసిపోయి వారి సొంత లాభాలకు స్వార్థంతో వారి వ్యాపారాలు నడిపించుకుంటున్నారు. యువకులు వెళ్లి ప్రశ్నించగ మాయ మాటలతో వారిని మగ్గిపెట్టి చేతులు దులుపుకుంటున్నారు, మరికొందరు కేవలం వారి సొంత వ్యాపారాల కోసమే పదవులను పార్టీలను అడ్డం పెట్టుకొని పబ్బం గడుపుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు,అధికారులు వెంటనే స్పందించి పరిశ్రమలపై తగు చర్యలు తీసుకోకపోతే రాబోయే కాలంలో ఇక్కడ ప్రజలు జీవనంగడపలేక వలస వెళ్లే పరిస్థితులు ఏర్పడతాయి.

## కనీసం మూడు కిలో మీటర్ల దూరంలోపరిశ్రమలు ఉండాలి

-సుమన్ బొంతపల్లి నివాసి



ఇక్కడున్న పరిశ్రమలతో చాలా ఇబ్బందులకు గురవుతున్నాము.రాత్రి అయిందంటే పరిశ్రమల నుండి దుర్వాసన,ముఖ్యంగ ధనలక్ష్మి నుండి ఐరన్ డస్ట్ పడుతుంది. పిల్లలతో బయట తిరగలేని పరిస్థితి,ఇప్పటికె కొత్త వ్యాధులతో సతమతం అవుతుంటే,ఈ పరిశ్రమలు ఇంకా ఇబ్బందికరంగ ఉన్నాయి,ఇప్పటికైనా పరిశ్రమలు గ్రామానికి కనీసం మూడు కిలోమీటర్ల దూరంలో ఉండాలని పరిశ్రమల నుండి వెలువడే ఐరన్ డస్ట్ గాలిలో కలిసి పక్కనే ఉన్న ఇళ్ళ వస్తువుల పైన తిను బండారాలపైన పడుతుంది.స్వచ్ఛమైన గాలి పెంచుకోలేకపోతున్నాము మా పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు పిసిబి అధికారులు పట్టించుకుని మా సమస్యను తీర్చాలి.

## పరిశ్రమలు పై ప్రతి ఒక్కరు ఉద్యమించాలి

-రమేష్ బొంతపల్లి నివాసి




చుట్టూ ఐరన్ పరిశ్రమ ఉండడంతో ఐరన్ డస్ట్ ఇంటిపై పడడంతో మా యొక్క పిల్లల కాళ్లు చేతులు నల్లగా అవుతున్నాయి ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఇంటిని పరిశుభ్రం చేసిన మరల అలాగే అవుతుంది బట్టలు బయట ఆరబెట్టిన అవి ఐరన్ ధూళితో నల్లగా అవుతున్నాయి నిత్యం ఈ దూలిని పీల్చుకోవడం వలన మా పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు హాస్పిటల్ కి వెళ్లి వేలల్లో డబ్బులు పెట్టలేని పరిస్థితి దయచేసి నాయకుల్లారా ప్రజలు కూడా గమనించాలి ఐదు ఆరు కిలోమీటర్ల దూరంలో డంప్యాడ్ కోసం ధర్నాలు చేస్తున్నాము కానీ మన చుట్టూ ఉన్న పరిశ్రమల కోసం ఎందుకు పట్టించుకోవడం లేదు పచ్చని అడవి కోసం ఎలా ఉద్యమిస్తున్నారో బొంతపల్లి లో ఉన్న పరిశ్రమలు ఉండకూడదని గ్రామ నివాసులు ప్రతి ఒక్కరు కంకణబద్ధులై ఉద్యమించాలి.

# కొండాపూర్ మండలంలోని ప్రతి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

సంగారెడ్డి మే 3 మనం న్యూస్ ప్రతినిధి....జిల్లా లో భూ భారతి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన కొండాపూర్ మండలం లోని ప్రతి గ్రామంలో భూ భారతి , గ్రామ రెవెన్యూ సదస్సులు పకడ్బందీగా నిర్వహించి భూ సమస్యలను శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు.

శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్ మాధురి,ఆర్ డి ఓ లు, తహాశీల్దార్లు, ఆర్ ఐ లతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... కొండాపూర్ మండలం లో ఈ నెల 5 తేదీ నుండి 19తేదీ వరకు, 23 గ్రామాలలో గ్రామ స్థాయిలో భూ భారతి రెవెన్యూ సదస్సులు పకడ్బందీగా నిర్వహించాలని, గ్రామాల్లో భూ సమస్యలు శాశ్వితంగా పరిష్కరించాలన్నారు.



గ్రామ భూ భారతి రెవెన్యూ సదస్సులలో అధికారులు టీంలు గా ఏర్పడి,టీం వర్క్ చేయాలన్నారు. అధికారుల సమన్వయం తో పని చేయాలన్నారు. ఈ సదస్సులు గ్రామాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించాలని, సదస్సు నిర్వహించే అధికారులకు స్టేషనరీ,కంప్యూటర్స్ లు అందించాలని ,ఈ రెవెన్యూ సదస్సులో 3 హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసి హెల్ప్ డెస్క్ లలో సీనియర్ లేదా జూనియర్ అసిస్టెంట్ల ను నియమించాలన్నారు. ఒక కంప్యూటర్ ఆపరేటర్ ను, ఒక తహసిల్దార్ ను,ఏం పీ డి వో, ఏం, పి ఓ ల డెస్క్ లు తప్పని సరి ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, త్రాగునీరు ఇతర సమస్యలపై కూడా ఒక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు.గ్రామాల్లో టామ్ టామ్,వేసి విస్తృత ప్రచారం చేసి భూ భారతి రెవెన్యూ సదస్సులలో ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు.రెవెన్యూ చట్టం పై అధికారులు అవగాహన కల్గి ఉండాలన్నారు . భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోవడానికి వచ్చే వారినుంచి దరఖాస్తులు పత్రాలు అందచేసి, క్షుణ్ణంగా పరిశీలించి జాగ్రత్తగా హెల్ప్ డెస్క్ లో ఉన్న వారు మాత్రమే దరఖాస్తును నింపాలన్నారు.ప్రజలు వారి భూ సంబంధిత సమస్యలతో వచ్చినపుడు భూ పత్రాల జిరాక్స్ తీసుకొని సదస్సులో హాజరుకావాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యలను తెలుసుకొని ఆ ఆ మండలాల్లో, గ్రామాల్లో ఉన్న సర్వే నంబర్ కు ఆయా సమస్యకు ఒక కోడ్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి భూ సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, జాగ్రత్తగా రికార్డు చేయాలన్నారు. అన్ని భూ సమస్యల ధరఖాస్తులను తెరస్కరించకుండా ఆన్లైన్ రికార్డు చేయాలన్నారు. ప్రతి భూ సమస్యను క్షేత్ర స్థాయిలో తనికి చేసి పరిష్కరించాలనీ పేర్కొన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా టెంట్, త్రాగునీరు,సైన్ బోర్డులు, ఫ్లెక్సీలు,మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, డిఆర్ఓ పద్మజ రాణి, సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి, తాసిల్దార్ అశోక్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా జరుపుకున్న శేఖాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి జన్మదిన వేడుకలు

**పాల్గొన్న ఎంపిడిఓ మహేందర్ రెడ్డి**

జహీరాబాద్ మే3 మనం న్యూస్: జహీరాబాద్ మండలంలోని శేఖాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జహీరాబాద్ పట్టణంలోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో శనివారంనాడు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.శేఖాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి జన్మదిన వేడుకల్లో భాగంగా మండల పరిషత్తు అభివృద్ధి అధికారి మహేందర్ రెడ్డి ఆమెకు శాలువకప్పి, పూలమాలలతో సత్కరించగా, సన్మానించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు కేక్ కట్ చేయించి, ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో స్థానిక ఎంపీడీఓ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అంకితభావంతో పనిచేస్తూ, నిత్యం గ్రామ సమస్యల గురించి ప్రస్తావిస్తూ, అహర్నిశలు వాటి పరిష్కారం కోసం తపిస్తున్న కార్యదర్శి భాగ్యలక్ష్మి నిండు నూరేళ్ల ఆయుష్షు ప్రసాదించాలని ఆ భగవంతునితో ప్రార్థించారు. ఆమె ఎల్లప్పుడూ ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. గత మూడు సంవత్సరాలుగా శేఖాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా భాగ్యలక్ష్మి విధులు నిర్వహిస్తూ, అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల గ్రామ పంచాయతీ కార్యదర్శులు సమత, మొహమ్మద్ మక్సూద్, నాగలక్ష్మి, గ్రామ పంచాయతీ సిబ్బంది మొహమ్మద్ మహమూద్, మొహమ్మద్ నసిరోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



# పిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడాలి

**– తొగుట సిఐ ఎస్.కె లతీఫ్**

తొగుట, మే 03, మనం న్యూస్: పోలీస్ స్టేషన్ కు వచ్చే పిర్యాదు దారులతో స్టేషన్ సిబ్బంది మర్యాదగా మాట్లాడాలని తొగుట సిఐ ఎస్.కె లతీఫ్ సూచించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందితో పరేడ్ నిర్వహించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా సిఐ లతీఫ్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే పిర్యాదిదారులతో మర్యాదగా, సున్నితంగా ప్రవర్తించాలని, ఎట్టి పరిస్థితుల్లో మద్యం తాగి వాహనం నడిపి విలువైన జీవితాలని కోల్పోవద్దన్నారు. ఉద్యోగరీత్యా ఎటువంటి అవినీతికి గాని, ఎదుటివారికి మన అవకాశాన్ని




ఆసరాగా తీసుకునే అవకాశం ఎట్టిపరిస్థితుల్లో ఇవ్వరాదని, స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పైన శ్రద్ధ చూపిస్తూ శారీరక శ్రమ తప్పక చేయాలన్నారు. స్టేషన్ సిబ్బంది ఒక కుటుంబం లాగా పని చేస్తూ తమ ఉద్యోగ విధులను సజావుగా చేసుకోవాలని, పై అధికారులు చెప్పిన విధిని తుచ తప్పకుండా పాటిస్తూ విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొనిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవీకాంత్ రావు, సిబ్బంది పాల్గొన్నారు

# మే 6 నుండి సమ్మర్ క్రికెట్ క్యాంపు

**-ఎస్.సి.ఏ. కార్యదర్శి కలకుంట్ల మల్లికార్జున్**



సిద్దిపేట, మే 03, మనం న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, ఉమ్మడి మెదక్ జిల్లా, సిద్దిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మర్ క్రికెట్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని సిద్దిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కలకుంట్ల మల్లికార్జున్ తెలిపారు. సిద్దిపేట క్రికెట్ స్టేడియంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే 6 నుండి జూన్ 5 వరకు ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొనాలనుకునే వారు హైదరాబాద్ క్రికెట్ ఆర్గనైజేషన్ వెబ్ సైట్ లో ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్కరసు రాజు, విజయ్, బాబు, మజీద్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.



## నేడే యుజి నీట్ పరీక్ష

**-పరీక్ష కేంద్రాలు పరిశీలించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిద్ధిపేట, మే 03, మనం న్యూస్ ప్రతినిధి: నేడు జరగనున్న యుజి నీట్ పరీక్షను పకడ్బందీగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో పరీక్ష నిర్వహించనున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలను ఆమె శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష రాసే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే పరీక్ష హాల్లోకి అనుమతించాలన్నారు. విద్యార్థులు తమ వెంట హాల్ టికెట్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు వంటి ఏదైనా గుర్తింపు కార్డు వెంట తీసుకురావాలని, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం కుదరదని తెలిపారు. అదేవిధంగా అభ్యర్థులను పరీక్ష కేంద్రాలకు ఉదయం11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పంపించడం జరుగుతుందని, కావున అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు త్వరగా చేరుకునేలా చూసుకోవాలన్నారు. ఆమె వెంట అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్, నీట్ పరీక్ష సిటీ కో ఆర్డినేటర్ సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణతోపాటు ఆరోగ్యమూ ముఖ్యమే

**-పోలీసులు ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలి**
**-వీక్లీ పరేడ్ ద్వారా ఫిజికల్ ఫిట్నెస్ కు దోహదం**
**-ఏ. ఆర్. అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్**

సిద్ధిపేట రూరల్, మే 03, మనం న్యూస్: పోలీస్ అధికారులు, సిబ్బంది నిత్యం విధి నిర్వహణతో పాటు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఏఆర్ అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్ సూచించారు. శనివారం పెద్దకోడూరు గ్రామ శివారులోని సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో జిల్లాలోని సివిల్, ఆర్మ్డ్, రిజర్వ్ పోలీస్ సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి ఫిజికల్ ఫిట్నెస్ తోపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి దోహదపడుతుందన్నారు. సమయం దొరికినప్పుడల్లా వ్యాయామం చేయడం అలవర్చుకోవాలన్నారు. ఎలాంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా అప్రమత్తంగా ఉండాలని, విధి నిర్వహణ ఎంత ముఖ్యమో ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యమన్నారు. ఆన్ లైన్ బెట్టింగులకు వెళ్లకుండా ఉండాలని, ఏవైనా ఇతర సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్ సిగ్నల్, ట్రాఫిక్ విధుల గురించి పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసిపి మధు, రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు పూర్ణ చందర్, ధరణి కుమార్, రాజేష్, విష్ణు ప్రసాద్, కార్తీక్, ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# యువత ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్**
**-ఘనంగా ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



సిద్ధిపేట అర్బన్, మే 03, మనం న్యూస్: ఉపాధి లేమితో కొట్టుమిట్టాడుతున్న యువత నేటి పరిస్థితుల్లో యువజన హక్కుల కోసం ప్రశ్నించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య 66వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవనం వద్ద శనివారం ఏఐవైఎఫ్ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐవైఎఫ్ దేశ వ్యాప్తంగా యువజన హక్కుల కోసం 1956 మే 3వ తేదీన ఢిల్లీలో ఏర్పడిన నాటి నుండి నేటి వరకు యువజన హక్కుల సాధన కోసం ఏఐవైఎఫ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వాలు ఎన్నికల ముందు యువతకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే హామీలు అమలు చేయకుండా యువతను నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను సన్మార్గంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, యువత తమ హక్కుల కోసం పోరాటం చేస్తూనే సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై ప్రశ్నించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కిష్టాపురం లక్ష్మణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, ఏఐవైఎఫ్ నాయకులు బొడిగె అఖిల్, అల్వాల రితీష్, రాజు, సుకుమార్, నిరంజన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మిరుదొడ్డి టీచర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

మిరుడొడ్డి, మే 03, మనం న్యూస్: మిరుదొడ్డి టీచర్స్ అసోసియేషన్ సభ్యులు నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా అందే రామచంద్రం, ప్రధాన కార్యదర్శిగా గజాబింకర్ రాజు, కోశాధికారిగా నేరండ్ల నరేష్, ఉపాధ్యక్షులుగా సాహెబ్ హుస్సేన్, అన్నెబోయిన శ్రీనివాస్, సహా కోశాధికారిగా తొకల శ్రీకాంత్, సలహాదారులుగా ర్యాకం మల్లేశం, మద్దెల రామచంద్రం, జాకీర్, ఈరుకుల్ల శ్రీనివాస్, గడ్డం కృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అద్యక్షులు అందే రామచంద్రం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు విద్యాపరంగా అభివృద్ధి చెందుటకు అసోసియేషన్ సహాయ సహకరాలు అందిస్తుందని తెలిపారు. అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో అనిల్, సాయిలు, కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## పోలీసుల కుటుంబానికి అండగా పోలీస్ శాఖ

**-పోలీస్ కమీషనర్ డా. బి. అనురాధ**

సిద్దిపేట రూరల్, మే 03, మనం న్యూస్: విధి నిర్వహణలో మృతి చెందిన పోలీస్ కుటుంబాలకు అండగా పోలీస్ శాఖ నిలుస్తుందని సిద్దిపేట పోలీస్ కమీషనర్ డా. బి. అనురాధ తెలిపారు. అనారోగ్యంతో మరణించిన ఏ. ఆర్. కానిస్టేబుల్ డి.వి.ఆర్. రాజు కుటుంబానికి పోలీస్ శాఖ భద్రత నుండి వచ్చిన రూ.8 లక్షల చెక్కును శనివారం వారి కుటుంబ సభ్యులకు సీపీ అందజేశారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ 2024 డిసెంబర్ నెలలో అనారోగ్యంతో మరణించిన ఏ. ఆర్. కానిస్టేబుల్ డి.వి.ఆర్. రాజు కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ తరుపున అందవలసిన బెనిఫిట్స్ లో భాగంగా పోలీస్ శాఖ భద్రత నుండి వచ్చిన రూ.8 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందన్నారు.

వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని వారికి అందిన ప్రతి రూపాయి పిల్లల పేరుపై ఎఫ్.డి. చేయాలని సూచించారు. పోలీస్ సిబ్బందికి, వారి కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, అధైర్యపడవద్దని ధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఏసిపి రవిందర్, ఎస్.బి. ఇన్ స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సూపరిండెంట్ అలీషా, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవిందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రవిరా జు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 8.02 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

జహీరాబాద్ మే3 మనం న్యూస్: జహీరాబాద్ నియోజకవర్గంలోని కొహీర్, ఝరాసంగం, న్యాల్ కల్, మొగుడంపల్లి, జహీరాబాద్ మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన 16 మంది పేదలకు (లబ్దిదారులకు) మొత్తం 8లక్షల 2వేల రూపాయల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్ర మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ డాక్టరు ఏ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు వారు 8,02,000 రూపాయల విలువగల సీఎం సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాలకల్, కోహిర్, ఝరాసంగం, మొగు డంపల్లి, జహీరాబాద్ మండలాల గ్రామాల లబ్దిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. న్యాల్ కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బసంతపూర్ శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ పట్టణ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కండెం నర్సిములు, కోహిర్ మండల పార్టీ అధ్యక్షులు రామ లింగారెడ్డి, మొగుడంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ మక్సూద్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హుగేల్లి ఎంజి రాములు యాదవ్, వెంకట్ రెడ్డి,అడ్వొకేట్ మొహమ్మద్ వజాహత్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్ లో చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులు ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి డాక్టరు ఏ. చంద్రశేఖర్ లకు ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఏఏ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు వారు చెక్కులు పంపిణీ చేశారో? దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కొహీర్ మండల పరిధిలోని మనియార్ పల్లి గ్రామానికి చెందిన పసుల వెంకట్ కు 60 వేల రూపాయల చెక్కు అందించగా, అదే మండలంలోని నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఆర్య మల్లికార్జున్ కు 60 వేల రూపాయల చెక్కును అందజేశారు. గోటిగార్ పల్లి గ్రామానికి చెందిన బోయ నరేష్ కు 60 వేల రూపాయల చెక్కు, బిలాల్ పూర్ గ్రామానికి చెందిన నాగేల్లి సమ్మయ్యకు 42,500 చెక్కును అందజేశారు. జహీరాబాద్ పట్టణానికి చెందిన మొహమ్మద్ ఖాద్రికి 27,500 రూపాయల చెక్కును,జహీరాబాద్ పట్టణానికి చెందిన గౌరిహా బేగంకు 37,500 రూపాయల చెక్కును అందజేశారు. జహీరాబాద్ పట్టణానికి చెందిన మొహమ్మద్ ఖలీల్ కు 50వేల రూపాయల చెక్కును అందజేశారు.

జహీరాబాద్ మండలం మల్ చెల్మా గ్రామానికి చెందిన గౌసీయా బేగంకు 50 వేల రూపాయల చెక్కును అందజేశారు. మొగుడంపల్లి మండలం అర్జున్నాయక్ తండాకు చెందిన బానోత్ వసురాంకు 45 వేల రూపాయల చెక్కును అందజేశారు. జహీరాబాద్ మండలం సత్వార్ గ్రామానికి చెందిన బ్రాహ్మణ తనియాకు 60 వేల రూపాయల చెక్కు అందజేయడం జరిగింది. మొగుడంపల్లి మండలం గుండు పల్లి గ్రామానికి చెందిన రుకితమ్మ 58 వేల రూపాయల చెక్కును అందజేశారు. న్యాల్ కల్ మండలం టేకూర్ కు చెందిన ఆగమయ్యకు 45 వేల రూపాయల చెక్కును అందజేశారు. అదే మండలంలోని న్యామతాబాద్ కు చెందిన

బిరాదర్ అప్పారావుకు 49 వేల రూపాయల చెక్కును అందజేశారు.

జహీరాబాద్ కు చెందిన రాబియా బేగంకు 60 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఝరాసంగం మండలంలోని చిల్కాపల్లి గ్రామానికి చెందిన మోహన్ రెడ్డికి 60 వేల రూపాయల చెక్కును, జహీరాబాద్ పట్టణంలోని పిఎన్ ఆర్ నగర్ (హమాలి నగర్ ) కాలనీకి చెందిన గంగామ్మకు 37,500 రూపాయల చెక్కును అందజేశారు.





# సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన

జహీరాబాద్ మండలంలోని మారుమూల గ్రామమైన మల్ చెల్మా గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు సహకారం తో, అతని ఆదేశాల మేరకు 5 లక్షల రూపాయలతో కొత్తగా నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణపు పనులకు భూమి పూజలు చేసి, శంఖుస్థాపన చేశారు.మొత్తంగా గ్రామస్తుల కోరిక మేరకు కొత్త సీసీ రోడ్డు నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేసి, శ్రీకారం చుట్టారు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్ కురుమ, ఇప్పేపల్లి పిఏసిఎస్ ఛైర్మెన్ మశ్చందర్, మండల, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆ సీసీ రోడ్డు నిర్మాణపు పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సంధర్భంగా గ్రామ నాయకులు, ప్రజలు ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్ కురుమలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఆనందం, స్థానిక ఎంపీటీసీ మాజీ సభ్యులు ఇస్మాయిల్, పార్టీ నాయకులు మోయిన్,రాములు, ప్రేమ్ సింగ్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు వహీద్ అలీ, మండల బిసి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, మండల పార్టీ యూత్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచులు చిన్నారెడ్డి, నాయకులు గోరెప్ప, భీమ్ రావ్, దత్తు రెడ్డి, మోహన్ రాథోడ్, శ్రీకాంత్, పిజి శంకర్, యేసు, శ్రీనివాస్, పాపన్న కఖయ్యూమ్, గ్రామ పంచాయతీ సెక్రటరీ నసీర్, తదితరులు పాల్గొన్నారు.




# పేదింటికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

కొండపాక, మే 3, మనం న్యూస్: పేదింటికి అండగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిలిచిందని కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం కొండపాక రైతు వేదికలో లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. పేద ప్రజలకు ఆర్థిక భారం పడకుండా ఉండడం కోసం హామీ ఇచ్చినట్టుగా పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, మండల ఆత్మ కమిటీ డైరెక్టర్లు వీరబ్రహ్మాం, సరోజ శ్రీనివాస్, శ్రావణ్ తహసిల్దార్ దిలీప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత యువకుడిని కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ఎస్సి, ఎస్టీ కమీషన్ చైర్మన్‌కు డిబిఎఫ్ వినతి**

గజ్వేల్, మే 03, మనం న్యూస్: దళిత యువకుడు ఊపిరి అజయ్ ను ఆర్ ఎస్ ఎస్, బిజెపి, భజరంగ్ దళ్ నాయకులు చట్టాన్ని చేతుల్లోకి తిసుకొని గుడ్డలూడదిసి, విపరీతంగా కొట్టిన వారిపై చట్టపరంగా కఠినంగా శిక్షించాలని శనివారం నాడు వేచరేణి బుడగ జంగాల కాలణికి ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మెన్ బక్కి వేంకటయ్యకు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్, రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు వినతిపత్రం ద్వారా బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేచరేణి గ్రామంలో బుడగ జంగాల ఊపిరి అజయ్ మతిస్థిమితం లేని వ్యక్తి హన్ మాన్ గుడి వద్ద అసభ్యకరంగా వ్యవహరించడం అనే దానిపై ఆర్ ఎస్ ఎస్, బిజెపి, భజరంగ్ ధళ్ నాయకులు చట్టాన్ని చేతుల్లోకి తిసుకొని ఇష్టానుసారంగా వ్యవహరించిన వారిపై ఎస్సి, ఎస్టి యాక్ట్ ప్రకారం చర్యతిసుకోవాలని డిమాండ్ చేశారు. కులం, మతం అదారంగా విచక్షణ కోల్పోయి ఇష్టానుసారంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్య తిసుకొవాలని డిమాండ్ చేశారు.





# ఘనంగా గంగమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

మిరుదొడ్డి, మే 03, మనం న్యూస్: గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శనివారం మిరుదొడ్డిలోని గంగమ్మ తల్లి ఆలయ అష్టాదశమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాభిషేకాలు, వస్త్రాలంకరణ, పుష్పార్చన, కుంకుమార్చన, దీపారాధనతో పాటు సామూహిక పూజలు నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాద వితరణతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైదిక నిర్వాహకులు రాజ పున్నయ్య శర్మ, చంద్రశేఖర శర్మ, రమేష్ శర్మ, గంగపుత్ర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రంగనాయక సాగర్‌లో విషాదం

**-నీట మునిగి ఇద్దరు పిల్లల మృతి**

చిన్నకోడూరు, మే 03, మనం న్యూస్: వేసవి సెలవులను ఆనందంగా గడుపుదామనుకున్న ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రంగనాయక సాగర్ రిజర్వాయర్ చూసేందుకు వెళ్లిన రెండు కుటుంబాలలో ఇద్దరు పిల్లలు నీట మునిగి చనిపోవడంతో బాధిత కుటుంబాల్లో రోదనలు మిన్నంటాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ కు చెందిన రెండు కుటుంబాలు హైదరాబాద్ కు వెళ్తూ మార్గమధ్యంలో ఉన్న రంగనాయక సాగర్లో సేద తీరేందుకు సరదాగా ఈత కొడుతున్నారు. అనుకోకుండా ఊహించని సంఘటనలో మెహరాజ్ (13), అర్బాజ్ (15) నీట మునిగి మృతి చెందారు. మెహరాజ్ తండ్రి యాకుబ్ బాబా మృతదేహాన్ని నీటి నుండి వెలికితీయగా అర్బాజ్ మృతదేహాన్ని గజ ఈతగాళ్ల సహాయంతో ఒడ్డుకు చేర్చారు. సంఘటనా స్థలాన్ని ఏసిపి మధు పరిశీలించి జరిగిన ప్రమాదంపై ఆరా తీసారు. రంగనాయక సాగర్ లో ప్రమాదాల నివారణ కోసం చర్యలు తీసుకుంటామని, లోతైన ప్రాంతాలలో ఈతకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏసిపి వెంట స్థానిక ఎస్.ఐ. బాలకృష్ణ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

సిద్దిపేట అర్బన్, మే 03, మనం న్యూస్ : జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్ సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామంలో ఏర్పాటు చేసిన పిఎసిఎస్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వరిధాన్యం సేకరణను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్, తేమ శాతం కొలిచే యంత్రాల పనితీరును పరిశీలించారు. రైతులతో మాట్లాడి



ధాన్యం కొనుగోలు చేయడానికి పట్టే సమయం గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం వెంటనే తేమ శాతాన్ని కొలిచి తూకం వేసి మిల్లులకు పంపించాలని అన్నారు. వివరాలను ఆన్లైన్ చేసి రైతులకు 48 గంటల్లో పేమెంట్ జరిగేలా చూడాలని అన్నారు. రైతులకు చల్లని త్రాగునీరు సౌకర్యం ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట అర్బన్ తాసిల్దార్ సలీమ్ మియా, సంబంధిత అధికారులు ఉన్నారు.

# నేటికీ మారని దివ్యాంగుల బతుకులు

**-ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ వికాస్ పథకాల్లో ప్రాధాన్యత కల్పించాలి**
**-దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకుల డిమాండ్**

సిద్దిపేట రూరల్, మే 03, మనం న్యూస్: ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ దివ్యాంగుల బతుకులు మాత్రం మారడం లేదని, వారి గురించి ప్రభుత్వాలు కనీసం ఆలోచించకపోవడం చాలా బాధాకరమని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు దండు శంకర్, చిట్యాల సంపత్ లు ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ వికలాంగుల పదాన్ని దివ్యాంగులుగా మార్చి ప్రధాని మోదీ దివ్యాంగులకు ప్రత్యేక విద్య, ఉద్యోగాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహించారన్నారు. దేశంలో అందరితో సమానంగా దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకొని రాజకీయాలకు తోడ్పాటు అందిస్తున్నారని, 2016 చట్టం ప్రకారం సమాన హక్కులు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లేదన్నారు. దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ అందించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2009 చట్టం ప్రకారం దివ్యాంగులకు విద్యను ఉచితంగా అందించాలన్నారు. అంత్యోదయ, గ్రామీణ ఉపాధిహామీ పథకంలో జాబు కార్డు ఇచ్చి 150 పని దినాలు కల్పించాలన్నారు. స్వయం ఉపాధి కల్పన కోసం ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రూ.10 లక్షల వరకు రుణ సదుపాయం అందించాలని కోరారు. ఈ సమావేశంలో టిజిడిజె.ఎస్. నాయకులు, క్రమశిక్షణ విభాగం కన్వీనర్ అరుగొండ మల్లేశం, మహిళా విభాగం అధ్యక్షురాలు లావుడ్య సరిత, సురేష్, గౌరవ సలహాదారులు శ్రీశైలం, పిడిశెట్టి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# దళిత యువకునిపై దాడిచేసిన వారిపై కేసు నమోదు

**హుస్నాబాద్ ఏసీపి వాసాల సతీష్**

కొమురవెల్లి, మే 03, మనం న్యూస్: దళిత యువకుని పై దాడి చేసిన వారి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు హుస్నాబాద్ ఏసీపి వాసాల సతీష్ తెలిపారు. కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వేచరేణి గ్రామం, ఎల్లాదాస్ నగర్ కు చెందిన ఊబిది అజయ్ గత రెండు రోజుల క్రితం గ్రామంలోని హనుమాన్ దేవాలయంలోకి వెళ్లి విగ్రహాన్ని కాళ్లతో తన్నాడనే నెపంతో కొందరు యువకులు అతనిపై విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచారని అన్నారు. జరిగిన సంఘటనపై కొమురవెల్లి ఎస్సై రాజు విచారణ చేపట్టి ఎక్కలదేవి శ్రీనివాస్, మేరుగోజు వెంకటేశం, గొడుగు సాయికుమార్, ఐత రాజు ఉదయ్ ప్రకాష్, పడకండి విక్కీ గుప్తా పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. కేసు విచారణ జరుగుతుందని మరి కొంతమంది నిందితులను గుర్తించి అరెస్టు చేసి రిమాండ్ కు పంపుతామని ఏసిపి సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ శ్రీను, కొమరవెల్లి ఎస్సై రాజు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# కే.వి.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

సిద్దిపేట అర్బన్, మే 03, మనం న్యూస్: కే.వి.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమాన్ మాలధారులకు నిత్యం పండ్ల పంపిణీ చేస్తున్నారు. ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు ఆధ్వర్యంలో హనుమాన్ శనివారం సైతం స్వాములకు పాలు, పండ్లు అందించారు. సిద్ధిపేట మార్కండేయ దేవాలయంలో హనుమాన్ మాల దీక్ష చేపట్టిన వారికి కేవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు 21 రోజుల పాటు పండ్లు , పాలు అందించేందుకు సంకల్పించారు. ఈ మేరకు ప్రతి దినం స్వాములకు పండ్లు, పాలు పంపిణీ చేస్తూ భగవంతుని పట్ల వారికి ఉన్న భక్తిని చాటుకోవడంతో పాటు, హనుమాన్ మాలధారులకు ఆసరాగా నిలుస్తున్నారు